పండుగ జోష్.. దసరా సంబురం

వేడుకగా నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే దసరా షాపింగ్ బొనాంజా

కంటోన్మెంట్, అక్టోబర్ 7: దసరా పండుగను పురస్కరించుకొని అటు షాపింగ్ సెంటర్లతో పాటు ఇటు సీజన్ సందర్భంగా 'నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే' దిన పత్రికల నేతృత్వంలో కొనసాగుతున్న దసరా షాపింగ్ బొనాంజాలో ప్రతి రోజు లక్కీ డ్రా ద్వారా గెలుచుకుంటున్న బహుమతులు, కొనుగోలుదారులకు పండుగ జోష్‌ను తెస్తున్నాయి. ఎంపిక చేసిన అవుట్‌లెట్లలో షాపింగ్ చేస్తున్న కొనుగోలుదారులు తమకు అంది వచ్చిన కూపన్లను ఆయా అవుట్‌లెట్ల లోని డ్రాప్ బాక్సుల్లో వేసేందుకు ఉత్సాహాన్ని చూపుతున్నారు. 'నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే' దిన పత్రికల ఆధ్వర్యంలో కొనసాగుతున్న దసరా షాపింగ్ బొనాంజా ఆరో లక్కీ డ్రా సోమవారం కార్ఖానాలోని ఆరెంజ్ గ్రూపు ఆటో ప్రైవేట్ లిమిటెడ్ షోరూంలో కొనుగోలుదారుల సమక్షంలో ఉత్సాహంగా కొనసాగింది. ఈ లక్కీ డ్రాను ఆరెంజ్ గ్రూపు డైరెక్టర్ రాహుల్ యలమంచలి, సేల్స్ జనరల్ మేనేజర్ జి.సంతోష్, సేల్స్ సీజీఎం పూర్ణిమ, నమస్తే తెలంగాణ ప్రకటనల విభాగం ఏజీఎం రాజిరెడ్డి, మేనేజర్ చరణ్ ఆనంద్‌లు నిర్వహించారు.

లక్కీ డ్రా విజేతలు వీరే..

కార్ఖానాలోని ఆరెంజ్ గ్రూపు ఆటో ప్రైవేట్ లిమిటెడ్ షోరూంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన లక్కీ డ్రాలో విజేతల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆరెంజ్ గ్రూపు షోరూంలో కారును కొనుగోలు చేసిన పనబోయిన గోపాల్ యాదవ్ (కూపన్ నం. 009246) మొదటి బహుమతిగా టీవీ గెలుచుకోగా, ద్వితీయ బహుమతిగా స్మార్ట్ ఫోన్‌ను మానేపల్లి జ్యువెల్లర్స్‌లో షాపింగ్ చేసిన డి.రమేష్(కూపన్ నం.013248) తృతీయ బహుమతిగా గిఫ్ట్ వోచర్‌ను చర్మాస్‌లో షాపింగ్ చేసిన స్వయంతిక ధార (కూపన్ నం. 038487) గెలుచుకున్నారు. లక్కీ డ్రాలో గెలుపొందిన విజేతలకు త్వరలోనే వారికి వచ్చిన బహుమతులను అందజేయడం జరుగుతుంది.

రెట్టింపు ఆనందం..

'నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే' దిన పత్రికల నేతృత్వంలో దసరా బొనాంజాలో భాగస్వాములు కావడం గర్వంగా ఉంది. నగరంలో ఉన్న తమ షోరూంలలో బొనాంజా ధమాకాకు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. దీంతో కార్ల కొనుగోలుదారులు ఆసక్తితో క్యూ కడుతున్నారు. నూతన ఆఫర్లతో ఈ పండుగ నేపథ్యంలో ఆరెంజ్ గ్రూపు షోరూంలలో కొనుగోలుదారుల సంఖ్య పెరుగుతుండటంతో ఈ పండుగ ఆనందం రెట్టింపు అయ్యింది. తమ సంస్థకు 'నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే' దిన పత్రికల ద్వారా నూతన ఉత్సాహం కలుగుతుంది. లక్కీ డ్రాలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు మరింత పండుగ సంతోషాన్ని డబుల్ చేస్తుంది. లక్కీ డ్రా సందర్భంగా టాటా కర్వ్‌ను మార్కెట్లోకి విడుదల చేయడం సంతోషంగా ఉంది.

– రాహుల్ యలమంచలి, డైరెక్టర్, ఆరెంజ్ గ్రూపు ఆటో ప్రైవేట్ లిమిటెడ్

పండుగ ముందే వచ్చింది

ఆరెంజ్ గ్రూప్‌లో దసరా పండుగ ముందే వచ్చింది. దసరా బొనాంజాలో భాగంగా కార్ల ఆఫర్లు కొనసాగుతుండటంతో కొనుగొలుదారులను ఆకట్టుకుంటుంది. 'నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే' దిన పత్రికల దసరా బొనాంజాలో భాగస్వామ్యవడంతో మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది. తమ షోరూంలో అనేక ఫీచర్లతో ఉన్న కార్ల అమ్మకాలు జోరందుకున్నాయి. కొనుగోలుదారులు బొనాంజాలో పాల్గొని కూపన్లు అందుకున్నారు. ఇంకా రెండు రోజులు మిగిలి ఉండటంతో ఈ బొనాంజాలో ఎక్కువ మంది కార్లను కొలుగోలు చేసేందుకు మక్కువ చూపుతారనే విశ్వాసం కలుగుతుంది. గతంలో కంటే ఈసారి ఆరెంజ్ గ్రూప్ షోరూంలో కార్ల కొనుగోలుకు నగర ప్రజలు ఆసక్తి కనబరుస్తుండటం సంతోషంగా ఉంది.

– జి.సంతోష్, సేల్స్ జీఎం, ఆరెంజ్ గ్రూపు ఆటో ప్రైవేట్ లిమిటెడ్

అదనపు బహుమతులు గెల్చుకునే అవకాశం

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే లక్కీ డ్రా అంటే మార్కెట్లో మంచి నమ్మకం, గుర్తింపు ఉన్నది. ప్రతి సంవత్సరం ఆటోమోబైల్ సంస్థలు విరివిగా ఈ ప్రోగ్రామ్‌కు స్పాన్సర్స్‌గా ఉండటానికి ఇదే ప్రధాన కారణం. ఆరెంజ్ గ్రూపు ఇచ్చే రాయితీలు కాకుండా అదనంగా నమస్తే తెలంగాణ వాళ్లు కూడా బహుమతులు అందజేయడం వల్ల కష్టమర్లకు అదనపు బహుమతులు గెలుచుకునే అవకాశం ఉంది.

– బి.పూర్ణిమ, సేల్స్ సీజీఎం, ఆరెంజ్ టాటా ఆటోప్రైవేట్ లిమిటెడ్

కార్ఖానాలో టాటా కర్వ్ కార్ ఆవిష్కరణ

ఆవిష్కరించిన ఆరెంజ్ గ్రూప్ డైరెక్టర్, నమస్తే తెలంగాణ ఏడీవీటీ ఏజీఎం

కార్ఖానా ఆరెంజ్ టాటా షోరూంలో నూతన కర్వ్ కారును ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ ఎలమంచిలి రాహుల్, సీజీఎం సేల్స్ బీ పూర్ణిమ, జీఎం జీ సంతోష్, నమస్తే తెలంగాణ అడ్వర్టైజ్‌మెంట్ ఏజీఎం రాజిరెడ్డి, మేనేజర్ శ్రీచరణ్ ఆనంద్

కంటోన్మెంట్, అక్టోబర్ 7: టాటా మోటార్స్ కర్వ్ ఎలక్ట్రిక్ వెర్షన్‌తో పాటు మరో రెండు వెర్షన్లను ఇప్పటికే భారత్‌లో ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సోమవారం ఆరెంజ్ గ్రూపు ఆటో ప్రైవేట్ లిమిటెడ్ నగరంలోని కార్ఖానా షోరూంలో కర్వ్ వాహనాన్ని ఆరెంజ్ గ్రూపు డైరెక్టర్ రాహుల్ యలమంచలి, నమస్తే తెలంగాణ ప్రకటనల విభాగం ఏజీఎం రాజిరెడ్డి, మేనేజర్ చరణ్ ఆనంద్‌లు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూతన వెర్షన్‌తో ఎంతో ఆకర్షణీయంగా ఉన్న కర్వ్ కార్‌ను నగరవాసులకు అందుబాటులోకి తీసురావడం జరిగిందన్నారు. ప్రధానంగా కర్వ్ కార్ ఫీచర్లు చూస్తే ఈ కార్ ఆకర్షణీయమైన డాష్ బోర్డ్‌తో వస్తుంది. ఇది పెద్ద సెంట్రల్ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్‌ను కలిగి ఉంది. ఇతర ఫీచర్లలో పనోరమిక్ సన్ రూఫ్, పవర్డ్ టెయిల్‌గేట్, ఎలక్ట్రికల్‌గా సర్దుబాటు చేయగల డ్రైవర్ సీటు, వైర్‌లెస్ ఛార్జర్, సరికొత్త ఐఆర్ఏ అప్లికేషన్, ఎలక్ట్రిక్ పార్కింగ్ బ్రేక్, ఇంజిన్ స్టార్ట్, స్టాప్ బటన్స్ కూడా ఉన్నాయి. అంతే కాకుండా పెద్ద స్క్రీన్, విలాసవంతమైన ఇంటీరియర్, 360 డిగ్రీల కెమెరా, వెంటిలేటెడ్ సీట్లు, ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌తో కూడిన పెద్ద ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌ను కలిగి ఉంది. ఇందులో స్మార్ట్, ప్యూర్+, ప్యూర్+ఎస్, క్రియేటివ్, క్రియేటివ్ ఎస్, క్రియేటివ్+ఎస్, అకాంప్లిష్డ్, అకాంప్లిష్డ్+ఎ ఉన్నాయి. 1.2 లీటర్ టర్బో పెట్రోల్ ఇంజన్, మాన్యువల్ గేర్‌బాక్స్ ఎంపికతో టాటా కర్వ్ బేస్ మోడల్ స్మార్ట్ వేరియంట్ ధర రూ.9.99 లక్షలుతో ప్రారంభమవుతుంది. కాగా, 1.5 లీటర్ టర్బో డీజిల్, 40 కిలోవాట్స్ బ్యాటరీతో ఎలక్ట్రికల్ వేరియంట్‌లలో టాటా కర్వ్ అందుబాటులోకి వచ్చింది. కార్యక్రమంలో ఆరెంజ్ గ్రూప్ సేల్స్ సీజీఎం పూర్ణిమ, జీఎం సంతోష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యూ వెర్షన్‌తో నిస్సాన్ మ్యాగ్నైట్

సిటీబ్యూరో, అక్టోబర్ 7(నమస్తే తెలంగాణ): అధునాతన ఫీచర్లు, మంచి డ్రైవింగ్ అనుభూతిని అందించేలా వినూత్న వెర్షన్‌తో కూడిన నిస్సాన్ మ్యాగ్నైట్ కొత్త మోడల్‌ను సోమవారం ఆవిష్కరించారు. సినీ నటి వర్షిణి సౌందరాజన్ ముఖ్య అతిథిగా హాజరై మేకిన్ ఇండియా స్ఫూర్తితో తయారు చేసిన మ్యాగ్నైట్‌ను నగరంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా 2020లో తొలిసారిగా మార్కెట్‌లోకి వచ్చిన నిస్సాన్ మ్యాగ్నైట్ కాలానుగుణ మార్పులతో మరింత పటిష్టంగా తీర్చిదిద్దుతున్నామని, ఇప్పటివరకు మరింత అత్యున్నత ప్రమాణాలు, భద్రతా సౌకర్యాలతో కూడిన సురక్షితమైన సరికొత్త మోడల్‌ను ఆవిష్కరించినట్లు ఎండీ సిరాజ్ బాబు ఖాన్, ఏఎస్ఎం అశోక్ అన్నారు. రూ. 5.99 లక్షల ప్రారంభ ధరతో మార్కెట్‌లోకి వచ్చిన నిస్సాన్ మ్యాగ్నైట్ ప్రయాణికులకు ఎంతగానో నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉజ్జయిని మహంకాళి ఆలయ ఆవరణలో..

భక్తిశ్రద్ధలతో బతుకమ్మ

సికింద్రాబాద్ కోర్టులో..

బతుకమ్మ వేడుకలు ప్రారంభమై సోమవారం నాటికి ఆరు రోజులైంది. కాగా, నగరంలో ఆశ్వయుజ పంచమి, ఆరో రోజున అలిగిన బతుకమ్మను బాలికలు, యువతులు, మహిళలంతా జనరంజకంగా జరుపుకున్నారు. అయితే, అలిగిన బతుకమ్మకు నైవేద్యంగా ఏమీ పెట్టకపోవడమే విశేషం. నగరంలో పలుచోట్ల మహిళామణులు భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పేర్చుకొని, పార్వతీదేవిని ప్రసన్నం చేసుకునేందుకు ప్రత్యేకంగా ఆడి పాడారు.

వక్ఫ్ భూముల పరిరక్షణపై నేడు సమావేశం

సిటీబ్యూరో, అక్టోబర్ 7(నమస్తే తెలంగాణ): వక్ఫ్ బోర్డు, భూముల పరిరక్షణ, వక్ఫ్ కమిషనరేట్, న్యాయాధికారులు మొదలైన అంశాలపై చర్చించేందుకు మంగళవారం జామియా నిజామియా కాంప్లెక్స్‌లో మధ్యాహ్నం 12 గంటలకు సమావేశం నిర్వహించనున్నారు. మాజీ ఎంపీ సయ్యద్ అజీజ్ పాషా, చైర్మన్ వక్ఫ్ బోర్డు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, చైర్మన్ సయ్యద్ ముక్తార్ హుస్సేన్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎంఏ సిద్ధిఖీ, మైనార్టీ మేధావులు, నిపుణులు హాజరు కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌తోనే ఎస్ఏ పోస్టులు భర్తీ చేయాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

ముషీరాబాద్, అక్టోబర్ 7: బీ ఈడీ చేసిన అభ్యర్థులతో నూటికి నూరు శాతం డీఎస్సీలో డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా స్కూల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో డీఈడీ ఎస్‌జీటీ పోస్టులు భర్తీ చేస్తున్నప్పుడు కేవలం బీ ఈడీ వారితోనే డీఎస్సీలో డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా స్కూల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయడానికి అభ్యంతరమేమిటని ప్రశ్నించారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేశ్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఎస్‌జీటీ టీచర్లచే 70 శాతం ప్రమోషన్ ద్వారా స్కూల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేస్తున్నారని, దీంతో బీ ఈడీ చదివిన నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. విషయ పరిజ్ఞానం ఎక్కువ కలిగి ఉన్న బీ ఈడీ వారికి 30 శాతం డైరెక్టు రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేస్తూ, విషయ పరిజ్ఞానం తక్కువగా ఉండి ఓపెన్ డిగ్రీ, బీ ఈడీ పూర్తి చేసిన వారిచే 70 శాతం ప్రమోషన్స్ ద్వారా స్కూల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయడం వల్ల నాణ్యతా ప్రమాణాలు లోపిస్తాయని అన్నారు. స్కూల్ ఎడ్యూకేషన్ బోర్డును, బోర్డు ఆఫ్ ప్రైమరీ ఎడ్యుకేషన్, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌లను విడదీయాల్సిందిగా కోరారు. ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు బీ ఎడ్ అభ్యర్థులకు ప్రత్యామ్నాయ అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నేతలు గుజ్జ కృష్ణ, అంజి, నంద గోపాల్, రాజేందర్, నరిసింహ గౌడ్, రవి కుమార్, బలరామ్, ఉదయ్, సుమన్‌లు పాల్గొన్నారు.

ముదిరాజుల హామీలను కాంగ్రెస్ అమలు చేయాలి

డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్

హిమాయత్‌నగర్, అక్టోబర్ 7: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ముదిరాజు కులస్తులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదర్‌గూడలోని మహాసభ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అన్ని రంగాల్లో వెనుకబడిన ముదిరాజ్ కులస్తుల సంక్షేమం, అభ్యున్నతి కోసం బీసీ-డీ నుంచి బీసీ-ఏ గ్రూప్‌లో చేర్చాలని అన్నారు. ఇతర కులాలతో జతకట్టి హక్కులతో పాటు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

సీవరేజీ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం

క్షేత్రస్థాయి పర్యటనలో జల మండలి ఎండీ

సిటీబ్యూరో, అక్టోబరు 7(నమస్తే తెలంగాణ): గ్రేటర్‌లో సీవరేజ్ ఓవర్ ఫ్లో నివారణకు జల మండలి చేపట్టిన 90 రోజుల స్పెషల్ డ్రైవ్ కొనసాగుతున్నది. ఈ మేరకు ఎండీ అశోక్ రెడ్డి ప్రతి రోజు పలు ప్రాంతాల్లో పర్యటిస్తుండగా, డివిజన్ ఆరులోని ఎర్రగడ్డ, హైమావతి నగర్, తదితర ప్రాంతాల్లో సోమవారం పర్యటించి స్పెషల్ డ్రైవ్ పనితీరును పరిశీలించారు. దాదాపు 500 గృహాలున్న ఈ ప్రాంతంలో 1979 సమయంలో నిర్మించిన సీవరేజ్ లైన్ తరచు పొంగిపొర్లి దుర్గంధం వచ్చేది. దీంతో పాటు ఈ ప్రాంతంలో ఉత్పన్నమయ్యే మురుగు మొత్తం ఒకే పైపులైన్‌కు అనుసంధానం చేసి ఉండటంతో ఒత్తిడి పెరిగి, మెయిన్ రోడ్‌పైకి సైతం వచ్చే పరిస్థితి నెలకొంది. ఫలితంగా ఈ ప్రాంతం నుంచి ఎక్కువగా ఎంసీసీ ఫిర్యాదులు వస్తుండటం, ఇటువంటి సమస్య పునరావృతం కాకుండా ఆ పురాతన పైపులైన్‌కు తాత్కాలిక మరమ్మతులు చేయాలన్న ఎండీ శాశ్వత పరిష్కారంగా, కొత్త పైపులైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారుల్ని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు.

సంగీత, నృత్య గురువుల సన్మాన సభలో పాల్గొన్న కేవీ రమణాచారి, జి.వసుంధర

లోతైన అధ్యయనానికి పోటీలు దోహదం

డాక్టర్ కేవీ రమణాచారి

తెలుగు యూనివర్సిటీ, అక్టోబర్ 7: భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేచే కళారూపాలు శాస్త్రీయ సంగీతం, నృత్య ప్రక్రియలను దశాబ్దాలుగా పరిరక్షిస్తూ భావితరాలకు అందిస్తున్న గురువులను సన్మానించుకోవడం ముదావహమని విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన 49వ జాతీయ స్థాయి సంగీత, నృత్య పోటీలను విజయవంతంగా నిర్వహించిన అభినందన సభలో సంగీత, నృత్య గురువులను ఘనంగా సన్మానించారు. ఔత్సాహిక కళాకారులను తీర్చిదిద్దడానికి కళా ప్రక్రియలలో లోతైన అధ్యయనం చేసేందుకు పోటీలు దోహదపడ్డాయని రమణాచారి పేర్కొన్నారు. గురువులు మధుమతి కులకర్ణి, వి.వాణీరమణి, ఆచార్య ఏలేశ్వరపు చలపతి శాస్త్రి, ఖజానా లెక్కల శాఖ ఉప సంచాలకులు జి.వసుంధర, నవ్యనాటక సమితి అధ్యక్షుడు వేమరాజు విజయ కుమార్, కార్యదర్శి నిశ్చల సుధామాల, డాక్టర్ ఇందిరా హేమ, డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, విశ్వనాథ మద్దిపట్ల, బీవీ నారాయణరావు, పి.రమాదేవి, ఆర్.ఎస్.సుధారాణి పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో బతుకమ్మ సంబరాలు

రాజాపేటలో పీహెచ్‌సీలో బతుకమ్మ ఆడుతున్న వైద్య సిబ్బంది

రాజాపేట, అక్టోబర్ 7 : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఆడి పాడారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి భరత్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ పురస్కారాల ప్రదాన కరపత్రాల ఆవిష్కరణ

గుండాల, అక్టోబర్ 7 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధులు సుద్దాల హన్మంతు, జానకమ్మ దంపతుల జ్ఞాపకార్థం ప్రతి ఏటా ఇస్తున్న జాతీయ పురస్కారాన్ని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు, గాయకుడు అరుణోదయ నాగన్నకు ఇవ్వనున్నారు. ఈ క్రమంలో సోమవారం ఉమ్మడి నల్లగొండ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో సుద్దాల గ్రామంలోని హన్మంతు స్మారక స్థూపం వద్ద కరపత్రాలర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 19న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్‌తేజ చేతులమీదుగా పురస్కారాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. కళాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కళాకారులు మందుల కృష్ణ, మాపల్లె శంకర్, గంట భిక్షపతి, గడ్డం ఉదయ్, పరకాల అజయ్, బోనాల నరేందర్, పాక ఉపేందర్ పాల్గొన్నారు.

మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

భువనగిరి అర్బన్, అక్టోబర్ 7 : మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు చెందిన నర్సింహానంద్‌ను శిక్షించాలని కోరుతూ సోమవారం సీఐ సురేశ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. అంతకుముందు ముస్లిం పెద్దల ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు.

మొగిలిపాకలో పశు వైద్యశాల ఏర్పాటు చేయాలి : సీపీఎం

వలిగొండ, అక్టోబర్ 7 : మండలంలోని మొగిలిపాక గ్రామంలో పశు వైద్యశాల ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. గ్రామంలో సోమవారం నిర్వహించిన సీపీఎం మహాసభలో ఆయన మాట్లాడారు. పశువులు, మేకలు, గొర్రెలు రకరకాల వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నాయని, మూగజీవాల చికిత్స కోసం మొగిలిపాక గ్రామంలో పశు వైద్యశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మామిడి వెంకట్‌రెడ్డి, మొగిలిపాక గోపాల్, సంగి శ్రీనివాస్, జంగయ్య, మర్ల నర్సింహ, సాగర్ పాల్గొన్నారు.

హనుమాన్ యూత్ కమిటీ ఎన్నిక

రామన్నపేట, అక్టోబర్ 7 : మండలంలోని నీర్నెముల గ్రామంలో సోమవారం హనుమాన్ యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా సోషల్ మీడియా ఇన్‌చార్జిగా ఆవుల సాయికుమార్, ఉపాధ్యక్షుడిగా దాసరి శ్రవణ్‌కుమార్, కార్యదర్శిగా చిప్పలపల్లి జితేందర్, సహాయ కోశాధికారులుగా ఉపేందర్, ఆవుల నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా నాగటి మత్స్యగిరి, చరణ్, రాజు, ఉదయ్ ఎన్నికయ్యారు.

వ్యాపారానికి అడ్డొందుకని..చెట్టుపై గొడ్డలి పెట్టు

- 50 ఏండ్ల వృక్షాన్ని నరికేసిన వైనం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న పర్యావరణ ప్రేమికులు

రోడ్డు మీద వెళ్లే వారికి తమ క్లినిక్ కనిపించడం లేదని చెట్టును నరికివేసిన దృశ్యం

బంజారాహిల్స్, అక్టోబర్ 7: రోజు రోజుకు పర్యావరణం దెబ్బ తింటోంది. ఈ విశ్వంలో ప్రకృతికి విరుద్ధంగా అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని, మొక్కల పెంపకం చేపట్టి, వనాల అభివృద్ధికి తోడ్పడాలని పర్యావరణవేత్తలు నెత్తి నోరు బాదుకుంటున్న రోజులివి. అయితే, నగరంలో ఓ వ్యాపార ఔటలెట్స్ వారు తమ వ్యాపారానికి చెట్టు, దాని కొమ్మలు అడ్డువస్తున్నాయని ఏకంగా 50 ఏండ్ల వృక్షాన్ని తొలగించారు. అయితే, దాని వివరాలిలా ఉన్నాయి. జూబ్లీ హిల్స్ చెక్‌పోస్ట్ నుంచి కేబీఆర్ పార్కు వైపు వెళ్లేదారిలోని బంజారాహిల్స్ రోడ్ నం.2లో ఇటీవల సినీ హీరోయిన్ చేతుల మీదుగా ఫెమినా ఫ్లాంట్ స్టూడియో, సికరా బ్యూటీ క్లినిక్‌లను అట్టహాసంగా ప్రారంభించారు. కాగా, తమ క్లినిక్ రోడ్డు మీద వెళ్లేవారికి కనిపించకుండా చెట్టు, దాని కొమ్మలు అడ్డుగా వస్తున్నాయని భావించిన క్లినిక్ నిర్వాహకులు జీహెచ్ఎంసీ పుట్‌పాత్ మీదున్న సుమారు 50 ఏండ్ల వయస్సున్న భారీ వృక్షాన్ని రాత్రికి రాత్రే నరికివేయించారు. ఈ దుర్మార్గానికి ఒడి గట్టిన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కేబీఆర్ పార్కులోని అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు.

జియాలజిస్టులు, ఏఈలకు శిక్షణ తరగతులు

మన్సూరాబాద్, అక్టోబర్ 7: నాగోల్, బండ్లగూడలోని భారతీయ భూవైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ (జీఎస్ఐటీఐ) కార్యాలయంలో సోమవారం 48వ బ్యాచ్ జియాలజిస్ట్స్, 4వ బ్యాచ్ అసిస్టెంట్ ఇంజనీర్ల ఓరియంటేషన్ కోర్సులు ప్రారంభమయ్యాయి. రిటైర్డ్ జీఎస్ఐటీఐ డైరెక్టర్ జనరల్ కుటుంబ రావు, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మాథ్యూ జోసెఫ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అజయ్ అగర్వాల్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.